# పంతులు బాబాయి

## పట్టమట్ట మాణిక్యాలరావు



"ఏం బాబూ! ఇంటర్వ్యూ ఏలా చేసావు?" అని ఆత్రుతగా ప్రశ్నించింది పార్వతమ్మ, అప్పుడే ఇంట్లోకి అడుగు పెట్టిన కుమారుడికి మంచినీళ్ళు అందిస్తూ.

"ఇంటర్వ్యూ బాగానే చేసానమ్మా. రిటెన్ టెస్టులో అన్నీ బాగానే రాసాను. కాని మన నుదుటి రాత బాగుండాలిగదమ్మా. అది మనం రాసింది కాదుగా!" తల్లి అందించిన, మంచినీళ్ళు తాగి, చొక్కా విప్పి హాంకెకు తగిలించి, గాలి బాగా వీస్తుందని దొడ్డి గుమ్మం గడప మీద కూర్చున్నాడు.

"ఏం బాబూ! అలా గంటున్నావు. అయితే ఫలితాలు తెలిసినట్టేనా. పోనీలే బాబూ. ఏం చేస్తాం. ఇంతకీ మన రోజులు బాగాలేవు. మీ నాన్నగారే బ్రతికుంటేనా... ఎంతమందికి ఆయన ఉపకారాలు చేసారు! తీరా సొంత కొడుకు చేతికి అందివచ్చే సమయానికి విధి మనల్ని చిన్న చూపు చూసింది. ఇదంతా మన దురదృష్టం బాబూ."

"అమ్మా! ఇంటర్వ్యూ చేసిన ఆఫీసరుకి నాన్నగారిని తెలుసుటమ్మా. 'పంతులు బాబాయి'గారి అబ్బాయా మీరు? అంటూ చాలా ఆనందించారమ్మా. ఆయన చిన్నతనంలో మెట్రిక్ పరీక్షలకు ఫీజు లేకపోతే ఆ డబ్బు నాన్నగారే సాయం చేసారుట. ఆయన అది చెప్పి చాల బాధ పడ్డారమ్మా. పేరుకి తను ఆఫీసరు అయినా గాని ఉన్న ఉద్యోగాలలో కొన్ని వెనుకబడిన తరగతులకు రిజర్వుడు, మిగిలినవి ఆయన పై అధికారుల ఇష్టానికి రిజర్వుడుట. ఇంటర్వ్యూ చెయ్యడం వరకే తన పని అని, అంచేత తన చేతులలో ఏమి లేదని, తనని తప్పుగా అర్థం చేసుకోవద్దని అన్నారమ్మా. నిజంగా ఆయన చాలా మంచి వారమ్మా. నాన్నగారి గురించి, ఆయన ఆదర్శ జీవితాన్ని గురించి చెప్తూ, ఈనాటి మన స్థితి విని, చాలా బాధ పడ్డారు. కానియ్యి మనకి కూడా మంచి రోజులు రాక పోవులే అమ్మా" అంటూ తల్లి ఇచ్చినకాఫీ తాగి బయటికి నడిచాడు శర్మ. బయటికి వెడుతున్న కొడుకును చూసి, నిట్టూరుస్తూ లోపలికెళ్ళి ఆలోచనలలో మునిగిపోయింది పార్వతమ్మ.

* * *

"పంతులు బాబాయి" అంటే తెలియనివారు గోదావరి మండలములో ఎవరూ లేరంటే అతిశయోక్తి కాదు. పంతులు బాబాయి అంటే తెలియని రాష్ట్ర నాయకులు ఎవరూ ఆ రోజులలో లేరు. ఎందుకంటే ఆయన తత్వం అలాంటిది. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ పది మందితో కలిసి తిరిగే మనిషి. ఖద్దరు పంచ, మోకాళ్ళ కిందకి వేలాడే లాల్చీ, పైన కండువా, కాళ్ళకి తోలు చెప్పులు, చిన్న గిరజాల జుత్తు, ఫాలభాగంలో మూడవ నేత్రంలా మెరిసే ఎర్రని కుంకుమబొట్టు: ఇదీ ఆయనవేషం. ఎక్కడి కక్కడ కలిసిపోయే తత్వం ఆయనది. అందరూ సిగరెట్లు తాగుతూంటే, ఆయనసిగరెట్లు తాగుతాడు. అంతేకాదు ఆశువుగా అరగంట ఆగకుండా ఆ సిగరెట్టుపై కవిత్వం చెప్పగలడు అది ఒట్టి సభా పూజ్యులను దట్టించేవాళ్ళ సమావేశమే అయితే, తను ఆ ముక్కు పొడుం



సంతానము
గర్భాశయ వ్యాధులు
సుఖ ప్రసవము
సెక్స్ అంతరంగిక
సమస్యలు
మొలలు, చర్మవ్యాధులకు
అనుభవ చికిత్స.
పోస్ట్ ద్వారా చికిత్స కలదు.

సరోజ నర్సింగ్ హోమ్
డా. ఎస్. సరోజినీదేవి - డా. వి. మధు
(సెక్స్ స్పెషలిస్ట్స్)
H.O శ్రీనివాస మహల్, గణపతిరావు రోడ్, విజయవాడ-3
బ్రాంచి: అన్నాటవర్, శీలంవారి వీధి, గుంటూరు-1


### గ మ ని క

వ్యక్తుల పేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరు పైన లేదా కార్డు పైన ఉదహరిస్తూ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి పంపండి.

సం.


30 రోజుల్లో ఇంగ్లీషు భాష
వెల 21-00 రూ.
[త్వరగా, సులభంగా, ఇంగ్లీషు మాట్లాడటం వ్రాయడం, నేర్పే పుస్తకం]
అన్ని షాపులలోనూ దొరుకుతుంది
లేదా 20 రూ. M.O చేయండి
రూపాయికి V.P.P పంపుతాము
క్వాలిటీ పబ్లిషర్స్


## పంతులు బాబాయి

పట్టింపులో ఆనందాన్ని అనుభవిస్తాడు. అంతేకాదు. ముక్కుపొడుం ఎలా తయారు చెయ్యాలో, పుగాకు రేకు ఎంత వేడిచేయాలో ఎంత నెయ్యి రాయాలో వగైరాలతో ఉప న్యాసాలిచ్చేవాడు. అలాగే కాఫీ, టీ లయినాకాని.

ఆ రోజులలో అనగా దేశం స్వాతంత్ర్యోద్యమ సంగ్రామములో తలమునకలుగా ఉన్న రోజులలో 1923లో అఖిల భారత కాంగ్రెసు మహా సభలు కాకినాడలో నేటి గాంధీనగరంలో జరిగాయి. ఆనాడు ఆనాటి ఆ సమావేశములకు ఆహ్వాన సంఘాధ్యక్షులు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు గారు, కార్యదర్శి మహర్షి సాంబమూర్తిగారు. బులుసు సాంబమూర్తిగారంటే పంతులు బాబాయికి ప్రత్యేక అభిమానం, గౌరవం. సమావేశంనాడు పంతులుబాబాయి నేర్పు, వాకచక్యం, కలుపుగోలుతనం. మహాత్మా గాంధీగారిని కూడా ఆకర్షించాయి మహర్షి సాంబమూర్తిగారు, ప్రకాశం పంతులుగారు, కళా వెంకట్రావు, పట్టాభి, తెన్నేటి, క్రొవ్విడి లింగరాజు, వల్లూరి ఒకరేమిటి అందరితోను కలిసిపోయి, అందరికీ కావలసిన వాడై, తానొక్కండైనా అందరికీ ఒక్కొక్కడై సలహా సంప్రదింపులకు, ప్రతివ్యక్తికి ఆత్మీయతతో దగ్గరయ్యేవాడు. ఆనాడు బ్రిటీషు పాలకులు కుత్సిత బుద్ధితో జరిపిన లాఠీచార్జీలో టౌనుహాలు దగ్గర మహర్షి సాంబమూర్తిగారిని లాఠీలతో బాదుతూంటే నిజంగా ఆనాటి పరిస్థితి చాలా హృదయ విదారకంగా ఉంది. ఆయన నెత్తుటి మడుగులో పడి వున్నారు. అది చూచి పంతులు బాబాయి గిలగిలలాడి పోయాడు. తర్వాత ఆయనకు సేవచేస్తు ఏడ్చేవాడు. అప్పుడు పంతులుబాబాయిని ఓదార్చడం మహర్షి వంతు అయింది.

అసలు చిత్రమేమిటంటే, పంతులు బాబాయి పైన పేర్కొన్న నాయకులందరి కన్నా చాలా చిన్నవాడు. అయినా అందరూ పంతులు, పంతులుబాబాయి అనే పిలిచే వారు. ఆఖరికి తన అసలు పేరు ఏమిటో తనే మరిచిపోయి, పంతులు బాబాయే తన పేరు అని నిర్ధారించుకున్నాడు. రాజమండ్రి దగ్గర సీతానగరంలోని సుబ్రహ్మణ్యంగారి ఆశ్రమం నుంచి శ్రీ మద్దూరి, క్రొవ్విడి లింగరాజుగార్ల సంపాదకత్వంలో వెలువడు తున్న "కాంగ్రెసు" పత్రికలో పంతులు బాబాయి రచనలు పుంఖాను పుంఖాలుగా వెలువడుచూ, సంపాదకుల ప్రోత్సాహంతో ప్రజలను చైతన్య వంతుల్ని చేసేవాడు. కారాగారవాసంకూడా తప్పలేదు ఇంత ఉత్సాహంతో కార్యక్రమాల్లో పాల్గొంటున్నా ఏనాడు తన పనులకు ఒక గుర్తింపు ఉండాలని గాని, తనని అందరూ పొగడాలనిగాని, తనొక ప్రథమశ్రేణి నాయకుడుగా చలామణి అవ్వాలని గాని, ఎప్పుడూ ఆశించలేదు. నిజానికి ఈ నాటి రాజకీయ నాయకుల స్వార్థ బుద్ధి, పదవీ వ్యామోహం పంతుల బాబాయికి ఉండి వుంటే ఈ కథ యింకొక విధంగా వ్రాయవలసి వచ్చేది

యిటు రాజకీయాలేకాదు, సాహిత్యం విషయానికి వస్తే నిజానికి ఆ రోజులలో పంతులు బాబాయి పాల్గొనకుండా గోదావరి మండలంలో ఏ సాహితీ సమావేశము జరిగేది కాదు. అసలు సమావేశాలకు రాణింపు పంతులు బాబాయితోనే వచ్చేది, అంటే అతిశయోక్తి కాదు. అందులో కులపతి అడవి బాపిరాజు గారికి, యితనికి బాగా స్నేహం కుదిరింది. "బాపి బావ" అంటూ చెట్టాపట్టాలేసుకుని తిరిగేవారు. నాలిక మీదెప్పుడు శశికళ నృత్యం చేస్తుండేది.

శ్రీ కోపల్లె హనుమంతరావు పంతులు గారు, పట్టాభి సీతారామయ్య గారు, ముట్నూరు కృష్ణారావు గారలు ముగ్గురు పవిత్ర ఆశయాలతో మచిలీపట్నంలో స్థాపించిన ఆంధ్ర జాతీయ కళాశాలలో బాపిరాజుగారు కొద్దికాలం ప్రిన్సిపాల్‌గా పని చేసారు. ఆ జాతీయ కళాశాల అంటే పంతులు బాబాయికి ఎంతో — పూజ్యభావం. అది ఒక పవిత్ర దేవాలయం అనేవాడు. అక్కడే కవిసామ్రాట్ విశ్వనాథ వారితో పరిచయం కలిగింది. విశ్వనాథ వారన్నా వారి వేయి పడగలన్నామాటలతో వర్ణించలేని అభిమానం. ఆనాడు ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థులు తర్వాత ఎంతెంతో ఉన్నత స్థానాలు పొంది, వివిధ కళారంగాలలో పేరెన్నిక గన్నారు.

కాకినాడ టుట్ప్రక్కల ఎక్కడ అష్టావధానము జరుగుచున్న అక్కడ 'పంతులు బాబాయి' పృచ్ఛకుడుగా ఉండ వలసిందే. హాస్యమునకు పృచ్ఛకులుగా శ్రీ గండికోట జోగినాథంగారు గిలిగింతలు

పిడతూంటే, అప్రస్తుత విషయాల ప్రశ్నలు అడుగుతూ, అవధాన కర్తలను కూడా ప్రశ్నిస్తూండేవాడు సంతులు బాబాయి యింక దసరా రోజులలో ఆ తొమ్మిది రోజులు కాకినాడ విడిచి ఎక్కడకు వెళ్ళేవాడు కాదు. విద్యాదాన సమాజం హాలులో దసరా గానసభ కి తప్పక హాజరు కావాలి

సంతులు బాబాయి, తొడమీద తాళం వేస్తూ, తల ఊపకుండా ఉండలేకపోయేవాడు. నాటకాలలో పానుగంటి వారి "కంఠాభరణం" అంటే మహాభిమానం. సాక్షి వ్యాసాలు నిజానికి సంతులుబాబాయి చదువుతూంటే వింటేనే, వాటిలో ఉన్న వ్యంగ్యం, విమర్శ మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి అనేవారు మిత్రబృందం. ఇలా ఒకటేమిటి, సంతులు బాబాయి లేకపోతే ఏ సమావేశమైనా లోటే. చాల సమయస్ఫూర్తిగా సమస్యల్ని పరిష్కరిస్తూ, అప్పుడప్పుడు సరైన సలహాలిస్తూ, చివరికి ఏపని కావాల్సివచ్చినా కూడా 'సంతులు బాబాయి తలుచుకుంటే కానిదిలేదు' అన్నట్లు ఉండేవాడు. అలాగని ఎప్పుడూ తన స్వార్థానికి ఎదుటి మనిషిని ఉపయోగించలేదు. యింకా నిజం చెప్పాలంటే తనే ఎదుటి మనిషి స్వార్థానికి బలైపోయాడు. తను నమ్మిన సిద్ధాంతాలకోసం ఏటికి ఎదురీదేవాడు. నోటితో నీతులు ఎదుటి వాడికి చెప్తూ వెనుక గోతులు తవ్వే తత్వం కాదు. ఆ నాడు పెద్ద పెద్ద నాయకులు కూడా మనస్ఫూర్తిగా పాల్గొనలేకపోయిన హరిజన బంతిభోజన కార్యక్రమములలో చురుకుగ పాల్గొనేవాడు. మొదటిరోజులలో తన వారి నుంచి ఎంతో వ్యతిరేకత ఎదురయ్యింది. కాని సంతులు బాబాయి తత్వాన్ని గుర్తించి, తర్వాత అతని సహాయం లేకపోతే బంధువర్గం కూడా ఏ పని చేసుకోలేకపోయేవారు. చుట్టాలిళ్ళలో ఎక్కడ పెళ్ళిళ్ళు అవుతున్నా సంతులు బాబాయి హాజరు కాకపోతే అసలు పెళ్ళి కళే ఉండేదికాదు ఆ పందిరికి.

తన కులస్థులు కూడా ఆదరించి ప్రోత్సాహమివ్వని, అనాథ హరిజన బాలుడు ఆనందరావును చేరదీసి, అతనిలో చదువు మీదున్న శ్రద్ధను గుర్తించి, అతనిని బడిలో జేర్పించి అతనికి చక్కటి చదువు చెప్పించి, అతనిని ఒక వ్యక్తిగా తీర్చిదిద్దాడు. అదీ సంతులు బాబాయి తత్వం.

ఎప్పుడూ ఒకరికి సహాయపడటమే కాని, సహాయం పొంది ఎరుగడు. దేశానికి స్వాతంత్ర్యము వచ్చింది, పరిస్థితులు మారిపోయాయి. పదవీ వ్యామోహాలు, పోటీలు పెరిగిపోయాయి సంతులు లాంటి అలాంటి లేక. సంతులు బాబాయి లాంటివారు ఆఖరి శ్రేణిలో ఉండిపోయారు. వెనుకకు తిరిగి చూచుకుంటే ఏముంది? శిథిలావస్థలో ఉన్న పెంకుటిల్లు, పాతబడిపోయి దీనంగా బాబాయి వైపు చూస్తోంది. మాగాణిబావి ఏగాణి మిగల్చకుండా చేతినుంచి వెళ్ళిపోయింది. తన వలన ఉపకారాలు పొంది తన సేవ పనులు చేయించుకున్న వారందరూ, తన నేతులకు అందకుండాపోయారు. పెద్ద పెద్ద నాయకులు అందరూ ఈ సంకుచిత వ్యక్తులతో సమంగా లేక మాత్రం సన్న మంచి దూరమయ్యారు. నిజంగా తన సొంత అవసరాలు వచ్చినప్పుడు ఆదుకునేవారు ఎవరూ లేరు. తనంటే అభిమానించేవారు ఒక్కొక్కరుగా వెళ్ళిపోయారు. మిగిలిన కొద్ది మందికి వయసు మళ్ళిపోయి ఉత్సాహాలు తగ్గిపోయాయి. తరాలు మారాయి. అంతరాలు పెరిగాయి. తనకి కూడా వయసు మళ్ళింది. ఎప్పుడేనా విశాఖ వెళితే "విశనాదం బాబు" పలకరించేవారు. రాజమండ్రి వెళితే లింగరాజుగారి దగ్గరకు వెళ్ళేవాడు. కాకినాడలో ఉంటూ, జటావల్లభుల పురుషోత్తంగారితో విశ్వహిందూ పరిషత్ సమావేశాలకు వెళ్ళేవాడు. భార్యకు ఉత్సాహం తగ్గిపోయింది. ఆర్థిక సమస్యలు ఎంతటివాడినైనా కృంగదీస్తాయి. యింటి సంసారం పెరిగింది. భార్య నిజంగా సుగుణాల రాశి. ఏనాడు కూడా విసుక్కుంటూ యిది కావాలి అని పెదవి తెరచి అడుగలేదు. తను ఆ పనులు ఈ పనులు అంటూ బయట తిరుగుతున్నా కూడా "ఏమండీ! కొంచెము విరామం, ఆ దగ్గు చూచి వెళ్ళకోండి" అని ఒక్కమాట కూడా చెప్పలేకపోవడమొక్కటే నిజానికి భారం వేసిన ఆ ప్రేమేనా? అని తలనాడు ఒక్కొక్కసారి అనుకుంటాడు. కాని ఆలోచన వచ్చినా తన దాత్మ అంగీకరించేది కాదు. అందుకే సౌర్యలక్ష్మి అంటే తనకి అంత ప్రేమ, అభిమానం. ఆవిడ కాలిలో ముల్లు గుచ్చుకుంటే తన కంట్లో గుచ్చుకున్నట్లు బాధపడేవాడు. పిల్లలు కూడా చాల బుద్ధిమంతులు. యింటో తల్లి ఏది పెడితే అది తిని క్రమశిక్షణతో పెరిగి చదువుకున్నారు. సంతులు బాబాయి మాటగా ఏడేనాటికి పెద్దబ్బాయి శర్మ బి కాం పాసయ్యాడు. వయసులో తిన్న లాఠీదెబ్బలు, జైలు జీవితం వాళ్ళు కొంతవరకు ఆరోగ్యం అప్పుడే చెడింది. పెద్దవాడు బి కాం పాసయ్యాడు. యింక ఎవరో పుణ్యాత్ములు, వాడికి ఉద్యోగం యిప్పిస్తే, యింక పర్వాలేదు ఉండొచ్చును.



మిగతా పిల్లల్ని వాడే పైకి తీసుకువస్తాడు — అని ఊహిస్తూంటే, అతని ఊహ ఊహలలో ఉండగానే, అకస్మాత్తుగా గుండెనొప్పితో రాత్రికి రాత్రే నిద్రలోనే, ఆఖరి శ్వాస తీసుకుని, వెళ్ళిపోయాడు.

తెల్లవారి చూచి అందరూ గొల్లుమన్నారు.

* * *

వారి వీరి సాయంతోను, దగ్గర ఉన్న నాలుగు కొబ్బరిచెట్లపై వచ్చే డబ్బుతోను, ఒకటి రెండు ప్రైవేట్లు కూడా చెపుతూ ఏదోరకంగా సంసారం నెట్టుకొస్తున్నారు. పాపం. ఆనందరావు కూడా సహాయం చేస్తున్నాడు. ఎంత ప్రయత్నించినా ఉద్యోగం దొరకడం చాల కష్టంగా ఉంది. ఉద్యోగం దొరకడం ఎంత కష్టంగా ఉందో, నిజానికి ఒక ఉద్యోగానికి అప్లికేషను పెట్టడం అంత కష్టంగా ఉంటోంది. రోజు గడవడమే కష్టంగా ఉంటుంటే, ప్రతి అప్లికేషను లోను రూపాయలకు రూపాయలు పోస్టలు ఆర్డరు, ఫోటోలు, రాత (ఋవ్వని) ఉద్యోగాల ఇంటర్వ్యూలకు రానుపోను ఖర్చులు, వాటికి సరిపడ చేతిలో డబ్బులేక చాల ఉద్యోగాలకు దరఖాస్తులు చెయ్యడం మానుకున్నాడు. నిజం చెప్పాలంటే ఉద్యోగం పొందడానికి శర్మకున్న అనర్హత కేవలం ఒక్కటే! అదే అతని కులం. కేవలం అగ్రకులం అయినంత మాత్రాన, అతని ఆర్థికస్థితి మారిపోదుగా? అయితే ఒకటి, నిజానికి రిజర్వేషనులు చాల అవసరం అని పంతులు బాబాయి గట్టిగా వాదించేవాడు. తప్పకుండా రిజర్వేషనులు ఉండాలి. వారందరి అభివృద్ధే నిజానికి దేశాభివృద్ధి.

ఏ జనులైనా అందరూ సోదరులే అనే భావం కలిగిననాడే నిజానికి గాంధీజీ ఆశించిన రామరాజ్యపు కలలపంట సిద్ధిస్తుంది. అయితే ఈ రిజర్వేషన్లు విదుటివారికి బాధాకరం కాకూడదు. స్వార్థ, వ్యర్థ రాజకీయాలకు యిటువంటి సున్నిత సమస్యలే సమిధలుగా ఉపయోగపడుతూ, అమాయకుల నడుమ అసూయాద్వేషాలు రగిలిస్తున్నాయి. చేయి చేయి కలపవలసినవారు, చేయి చేయి నరుక్కుంటున్నారు. అంతేకాని యిది అసలు వ్యక్తిగత ద్వేషమ్యాలు పెంచుకోవలసిన సమస్యకాదు— అనేవాడు పంతులు బాబాయి. అంతేకాని, తన కొడుక్కి ఉద్యోగము దొరకక

## పంతులు బాబాయి

పోవడానికి కేవలం ఏదో ఒక వర్గము వారే కారణమని ఏనాడు ఆయన అనుకోలేదు. అది రాజ్యాంగము నిర్దేశించిన సూత్రము.

వ్యాధి మూలాన్ని తెలుసుకొని మందు వేయాలి కాని, కాలుమీద కురుపేసిందని, చెయ్యి నరుక్కుంటే మంచిది కాదు— అని చెప్పేవాడు, నమ్మేవాడు.

* * *

"బాబూ! ఏం చేద్దాం. నిల్లుండే మీ నాన్నగారి సంవత్సరీకాలు. చూడబోతే చేత గవ్వలేదు. ఏం చేయడం? యిటు విశ్వగాడు రెండు రోజుల్నుంచి కళ్ళు తెరవడంలేదు. యింకా ఏదో ఆ డాక్టరుగారు మీ నాన్నగారి స్నేహితులు కాబట్టి, ఊరికే చేస్తున్నారు. ఎలాగో ఏమిటో!"

"ఊరుకో అమ్మా! అన్నిటికీ ఆ దేముడే ఉన్నాడు. ఎలా జరిగేవి అలాగే జరుగుతాయి. నాన్నగారు ఎప్పుడూ ఎవరికి అన్యాయం చెయ్యలేదు. ఆయన మంచితనమే మనకెప్పుడూ దారి చూపెడుతూంటుం

### చావటానికి హక్కు!

అణ్వస్త్రయుద్ధం సంభవిస్తే విపరీతమైన ప్రాణనష్టం జరుగుతుందని అందరికీ తెలుసు. అయితే ఒక రకంగా ఆలోచిస్తే చనిపోయేవారే అదృష్టవంతులనిపిస్తోంది. అణ్వస్త్రాలకు గురై, వికలాంగులుగా మారి తీరని వ్యధతో క్షణ క్షణం మృత్యువుతో పోరాడే వారి సంగతి చెప్పనలవికాదు. అందుకని అటువంటి పరిస్థితుల్లో వీరందరికీ చనిపోయే హక్కు వుండాలని పశ్చిమ జర్మనీలోని ఒక వర్గం కోరుచున్నారు. ఈ వర్గంలో సుమారు వెయ్యిమంది వున్నారు. వీరి కోరికకు తగినట్లుగా చట్టాన్ని సవరించాలని కూడా వీరు ప్రభుత్వాన్ని కోరుచున్నారు. మృత్యువే మానవునికి ఉపశమనం కలించగలసందర్భంలో, డాక్టర్లు మృత్యువునివ్వకపోతే, రోగులే మృత్యువు నాహ్వానించవచ్చునని వీరు వాదిస్తున్నారు.

దమ్మా. చూద్దాం. అన్నిటికి వాడే ఉన్నాడు. ఉండు ఏదో రిక్షా గుమ్మంలో ఆగింది. ఎవరో వచ్చినట్లున్నారు, మన గుమ్మంలోనే దిగారు. ఎవరొచ్చుంటారు."

"అమ్మా! నేనమ్మా. ఆనందరావుని వచ్చేను" అంటూ పిలుస్తూనే మెల్లెక్కి లోపలికి వస్తున్న ఆనందరావుని చూసి "రా బాబూ. రా కాళ్ళుకడుక్కో" అంటూ చెంబుతో నీళ్ళిచ్చింది పార్వతమ్మ.

"అమ్మా! రేపు నాయనగారి రోజు కదా అని బొంబాయి నుంచి వచ్చానమ్మా ఆయన ప్రసాదం తినాలి. నేను ఈరోజు యిలా ఉన్నానంటే నాయనగారి చలవే అమ్మా తమ్ముడూ నిజం చెపుతున్నా. ఆ నాడు నేను అనాధను అవటంచేత మావాళ్లేనన్ను చూడని రోజుల్లో, నాచేత బలవంతంగా చేయిస్తున్న పాలికాపు పని మానిపించి, నన్ను చేరదీసి, నేను చదువుకుంటాను అని ఉత్సాహం చూపిస్తే, నాకు చదువు చెప్పించి నన్ను మనిషిని చేశారు నాయనగారు. మీ చేతి చలువ మంచిదవడముతో, మీరు నా నోటి కిచ్చిన మొదటి ముద్ద అక్షయమయి, నన్ను పైకి తీసుకువచ్చి, సంఘంలో నాకొక ఉన్నత స్థానం కలిపించింది. ఒక వ్యక్తిగా నిలబెట్టింది. వ్యాపారంలో అభివృద్ధి చెందాను. అమ్మా! మీరు ఎప్పుడూ నన్ను వేరుదృష్టితో చూడలేదు. కన్న తల్లిదండ్రులు ఎవరో తెలియని, పాపఫలంగా సాటివారిలో అనాదరణతో పెరుగుతున్న నన్ను మీరు తమ్ముడితో సమానంగా పెంచారు. ఎంతోమంది కేవలం నోటితో చెప్పే మాటల్ని నాయనగారు తన విశాలమైన మనసుతో ఆచరించి చూపెట్టారమ్మా. యింకా నిజం చెప్పాలంటే అమ్మా! నిజంగా మీ మంచితనమే నాయనగారి ఆదర్శాలకు మూలస్తంభం అమ్మా. అమ్మా యికమీరేమి చెప్పవద్దు. యిదిగో ఈ డబ్బుతో నాయనగారి రోజు పూర్తి చేయండి. తర్వాత మీరు, తమ్ముళ్ళు నాతో వచ్చేయ్యండి. అక్కడ తమ్ముడికి ఉద్యోగం యిప్పిస్తాను. యిక్కడ ఈ పోటీలలో తమ్ముడు నెగ్గలేడు. వాడికి అసలే నోటిలో నాలుక లేదు. ఏమంటావు తమ్ముడూ" అంటూ గలగల మాటాడుతూ, జేబులోంచి నోట్ల కట్ట తీసి యిస్తూంటే జవాబు చెప్పలేక, నిలబడిపోయింది పార్వతమ్మ.